నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
శుక్రవారం 7 ఫిబ్రవరి 2025 పేజీలు 8

# పాఠశాలల పున:నిర్మాణ పక్రియకు ఆమోదం: కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలోని మొత్తం 38 మండలాల పాఠశాలల పునఃనిర్మాణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆమోదించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో పాఠశాలల పునఃనిర్మాణానికి సంబంధించి నియోజకవర్గాల వారీగా ప్రతి మండలం నుంచి తయారు చేసిన పిపిటిలపై సమీక్ష నిర్వహించారు. పలు సూచనలు, ఆదేశాలు చేశారు. కొన్నిచోట్ల చిన్నచిన్న మార్పులు చేయవలసిందిగా సూచించారు. మండల విద్యాశాఖాధికారులు వారు తయారు చేసిన పిపిటిల ద్వారా వారి మండలాలలో పాఠశాల పునఃనిర్మాణం చేపట్టిన తరువాత ఏర్పాటు చేయబోయే పాఠశాలల వివరాలను కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ఏ.కిరణ్‌కుమార్, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్స్, ఉపవిద్యాశాఖధికారులు, డిసిఈబి సెక్రటరీ, మండల విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు.

# గ్రానైట్ పరిశ్రమను ఆదుకుంటాం

**గడిచిన అయిదేళ్లలో భారీగా తగ్గిన ఎగుమతులు**

**రాయితీలు, గిట్టుబాటు ధరలపై చర్చించిన ప్రతినిధులు**


**సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ**

**మంత్రి గొట్టిపాటితో జిల్లా గ్రానైట్ పరిశ్రమల యాజమాన్యం భేటీ**



సూర్యప్రతినిధి, ఒంగోలు

గ్రానైట్ వ్యాపారానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందు కృషి చేస్తానని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సచివాలయంలో గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులు, ఉమ్మడి ప్రకాశం జిల్లా గ్రానైట్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం సచివాలయంలో విద్యుత్ శాఖ మంత్రితో భేటీ అయ్యారు. గ్రానైట్ పరిశ్రమ ఎదుర్కొంటున్న కీలక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వ్యాపార నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలతో పాటు కూలీల కొరత, రాయల్టీ, గత ఐదేళ్లుగా తగ్గిన ఎగుమతులు, సరైన గిట్టుబాటు ధర లేకపోవడం వంటి వాటిపై సమావేశంలో చర్చించారు. ఆంధ్ర ప్రదేశ్ గ్రానైట్ పరిశ్రమకు పూర్వ వైభవం రావాలంటే అందరికీ ఉపయుక్తంగా మిగతా 3లో



# ముఖ్యమంత్రితో చర్చిస్తా..

**కోవిడ్ కాలానికి అద్దె రద్దుకు ప్రయత్నిస్తా**


**ఓఎంసికి కట్టాల్సిన అద్దె బకాయిలు వ్యాపారులు చెల్లించాలి**

**చిరు వ్యాపారులకు మార్కెట్‌లో షెడ్స్ వేయిస్తా**

**మార్కెట్‌లో ఆక్రమణల తొలగింపు చర్యలు చేపడతాం**

**కొత్త కూరగాయల మార్కెట్ వ్యాపారులతో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: మీకు ఎలాంటి ఇబ్బంది రానివ్వను, సమస్యలకు పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటాం, ఓఎంసికి కట్టాల్సిన అద్దె బకాయిలు చెల్లించాలని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ మార్కెట్ వ్యాపారులకు సూచించారు. గురువారం కొత్త కూరగాయాల మార్కెట్‌లో వ్యాపారులతో సమావేశం అయ్యారు. వర్తకుల పక్షాన శ్రీనివాసరావు సభలో మాట్లాడారు. సుమారు 20 ఏళ్ల క్రితం కొత్త మార్కెట్ ఏర్పడినప్పుడు పురపాలక సంఘం లాటరీ పద్ధతిన సుమారు 500 మందికి దుకాణాలు కేటాయించిన వైనాన్ని గుర్తు చేశారు. వ్యాపారానికి అనువుగా లేనందున, షాపుల ముందు తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారని తెలిపారు.



అంతే కాకుండా కోవిడ్ కాలంలో వ్యాపారాలు సవ్యంగా జరగక, పూట గడవక వర్తకులు నష్టాలు పాలయ్యారని పేర్కొన్నారు. కోవిడ్ కాలానికి మిగతా 3లో

# జగన్‌వి ఉత్తర కుమార ప్రగల్బాలు



**జగన్ గెలుస్తాడనే నమ్మకం లేకనే వైసీపీని వీడుతున్న నేతలు**

**మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

సూర్యప్రతినిధి, ఒంగోలు

గుమ్మడికాయ దొంగ ఎవ్వరంటే జగన్ భుజాలు తడుముకుంటూ.. పెద్దిరెడ్డి కుటుంబ అక్రమాలపై మీడియాలో రాయని పేర్లను కూడా తానే స్వయంగా బయటపెట్టుకుంటున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం వెలగపూడి సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ జగన్ అండ్ జగన్ టీంలో తప్పెవ్వరు చేసినా శిక్ష తప్పదని హెచ్చరించారు. జగన్ అహంకారానికి ప్రజలు 11 సీట్లు ఇచ్చారని, ఆయన మానసిక పరిస్థితి బాగాలేనందునే ప్రస్తుతం 0.0లో ఉన్న వాడు 2.0 అంటున్నాడని దుయ్యబట్టారు. జగన్ గెలుస్తాడనే నమ్మకం లేకనే నేతలు పార్టీని వీడుతున్నారు. వైసీపీని, జగన్‌ని బంగాళాఖాతంలో ప్రజలు ఎప్పుడో కలిపేశారని గుర్తుచేశారు. మేము గేట్లు తెరిస్తే ఎమ్మెల్యేలంతా కూటమిలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారాన్నరు. జగన్ అసెంబ్లీకి రావడం లేదంటే ఆయనకు ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి లేదనే విషయాన్ని గుర్తుచేశారు. సూపర్ సిక్స్ గురించి మాట్లాడుతున్న జగన్ నవరత్నాలు ఎప్పుడు అమలు చేశారన్నారు. నాడు ఇచ్చిన హామీలు అమలు చేయనందుకే ప్రజలు జగన్ చొక్కా పట్టుకుంటారనే ప్రజల్లో రాకుండా పరదాల మాటున తిరిగారని ఎద్దేవా చేశారు. జగన్ మాదిరి కూటమి ప్రజలను మోసం చేయదని, ప్రజలకిచ్చిన అన్ని హామీలు అమలు చేస్తామని మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు.



# వైసిపి అప్పులు ప్రభుత్వంపై పెనుభారం

**సంక్షేమం పేరుతో వైసిపి బురిడీ**

**సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు**

**ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**

పర్చూరు, మేజర్‌న్యూస్: వైసీపీ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పుల కుప్ప కూటమి ప్రభుత్వానికి పెనుభారంగా మారిందని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. గురువారం మిగతా 3లో




# పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలి

**కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ విజయానంద్**

బాపట్ల, మేజర్‌న్యూస్: దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకే జీరో పావర్టీ పి-4 విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ విజయానంద్ తెలిపారు. రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో గురువారం వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి హాజరయ్యారు. పేదరికాన్ని రాష్ట్రంలో సమూలంగా నిర్మూలించాలనే దిశగా ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ చెప్పారు. జీరో పావర్టీ పి-4 విధానానికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో పనిచేయనుందన్నారు. ఫిబ్రవరి 7 నుంచి 22 వరకు నిర్వహించే సర్వేలో పౌరులను భాగస్వామ్యం చేసే లక్ష్యంతో మార్గదర్శకాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. పేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యమని ఆయన వివరించారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సర్వే శరవేగంగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, సిపిఓ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన మాజీ మంత్రి వనమా



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళిను మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ వైద్య విధాన శాఖ మంత్రి సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఫౌండర్ చైర్మన్ వనమా వెంకటేశ్వరరావు. ఈ సందర్భంగా సెయింట్ ఆన్స్ కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు కలెక్టర్ ను దుశ్శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించారు. కళాశాల మేనేజర్ ఆర్ వి రమణ మూర్తి, ఫిజికల్ డైరెక్టర్ అన్నం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## డిఎల్పీవో కుమారస్వామికి సత్కారం



చుండూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: చుండూరు మండలం ఈఓపిఆర్‌డి గా పనిచేస్తున్న కుమారస్వామికి బాపట్ల డిఎల్పిఓగా అదనపు బాధ్యతలు అప్పగించడం పట్ల చుండూరు మండల సర్పంచ్ ల సంఘం తరపున గురువారం ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు అమ్మిశెట్టి శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఈఓపి ఆర్డిగా కుమార్ స్వామి అనేక సేవలు అందించారన్నారు.అటువంటి వ్యక్తికి డి ఎల్ పి ఓ గా బాధ్యతలు అప్పగించటం అభినందనీయమని,కుమార్ స్వామి నేతృత్వంలో గ్రామ పంచాయతీలు అభివృద్ధి సాధించగలవని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కుమార్ స్వామిని ఘనంగా సత్కరించారు,కార్యక్రమంలో ఆలపాడు గ్రామ సర్పంచ్ చేబ్రోలు విజయలక్ష్మి బొడియ్య, పెనుగుదురుపాడు మాజీ సర్పంచ్ వాగోలు రమేష్ బాబు తదితరులున్నారు.

## 'సూర్య' కథనానికి స్పందన





పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని ఖాజీపాలెంలో ప్రధాన రహదారిపై త్రాగునీటి పైపు లైన్ మరమ్మత్తుల కోసం సుమారు పది రోజుల క్రితం పంచాయతీ సిబ్బంది రహదారికి (గుంత) గండి కొట్టి గుంత ను పూడ్చి వేయకుండా గాలికి వదిలేశారు అని నేటి దినపత్రిక సూర్య దినపత్రికలో గురువారం ప్రత్యేక కథనాన్ని ప్రచరించగా ఎట్టికేలకు మండల స్థాయి అధికారులు పంచాయతీ అధికారులు స్పందించి గుంత పుడ్చివేశారు. దీనితో వాహన చోదకులు కళాశాల విద్యార్థులు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## యాచకులకు దుప్పట్లు పంపిణీ



బాపట్ల, మేజర్‌న్యూస్: గత 15 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ భావపురి సీనియర్ సిటిజన్స్ వారి ఆధ్వర్యంలో యాచకులకు చిలు రోడ్ లో సాయిబాబా గుడి, వెంకటేశ్వర స్వామి గుడి, భవ నారాయణస్వామి, శివాలయము పలు దేవాలయము లలో యాచకులకు గురువారం దుప్పట్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కె. శ్రీహరి, బాపట్ల జిల్లా సీనియర్ సిటిజన్ అధ్యక్షులు గండూరి వీరబ్రహ్మం, సెక్రటరీ కృష్ణారావు, ట్రెజరర్ బి.వెంకటేశ్వర్లు, కోటి సుబ్బారావు, కె. కాళిదాసు, శ్రీనివాసు, ఎం.ఎల్.వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యాక్ట్‌కు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠినచర్యలు



రేపల్లే, మేజర్‌న్యూస్: ఆడపిల్ల యొక్క ప్రాధాన్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని ఆర్.డి.ఓ ఎన్ రామలక్ష్మి సూచించారు. గురువారం స్థానిక కార్యాలయంలో సబ్ డిస్ట్రిక్ట్ లెవెల్ మల్టి మెంబర్ అప్రోప్రియేట్ అథారిటి కమిటీ సబ్ డిస్ట్రిక్ట్ లెవెల్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఆర్. డి.ఓ మాట్లాడుతూ ప్రతి స్కాన్ సెంటర్ కి క్లినికల్ పి.సి.పి.ఎన్. డి.టి. రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని గర్భవతులకు ఆర్.ఎం.పి ప్రిస్క్రిప్షన్ తో స్కాన్ చేయకూడదనీ సూచించారు.ప్రతి స్కాన్ సెంటర్లు విధిగా రికార్డు మెయింటెయిన్ చేయాలని పేషెంట్ పేరు,ఏజ్,అడ్రస్,కాంటాక్ట్ నెంబర్,రిఫర్ చేసిన డాక్టర్ పేరు,హాస్పిటల్ అడ్రస్ తప్పని సరిగా ఉండాలనీ తెలిపారు.వైద్యశాలలు లో హై రిస్క్ ఏ.ఎన్. సి.ఎస్ కేస్ లను 108 ద్వారా దగ్గరలో ఉన్నా కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ కి కానీ, డిహెచ్ కి కానీ, జిజిహెచ్ కి పంపించాలని సూచించారు.ప్రతి గవర్నమెంట్ స్కూల్ మరియు కాలేజెస్ లో పి.సి.పి.ఎన్. డి.టి అవేర్నెస్ క్యాంప్స్ కండక్ట్ చేయాలని తెలిపారు. ఎక్కువగా షెడ్యూల్ తెగలు ఏరియా లో అవైడ్ చైల్డ్ మారేజ్స్,చైల్డ్ లేబర్, చదువుకోమని మోటివేట్ చేయాలని కోరారు. ఎస్.టి.లు ఉన్నా ఏరియాలో స్పెషల్ మెడికల్ కాంప్స్ ఏర్పాటు చేయాలనీ తెలిపారు.ఎవరైనా యాక్ట్ కి విరుద్ధంగా చర్యలకు పాల్పడినట్లు ఐతే వారికి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశం లో కమిటీ సభ్యులు డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు రావు , డాక్టర్. భూషణ్ రావు,డాక్టర్. వసంత వీర రాఘవయ్య ,డాక్టర్. సుధరకారన్,డాక్టర్. శ్వేతా,డాక్టర్. కృష్ణ చైతన్య ,డాక్టర్. రమేష్ ,డాక్టర్. జాన్ ప్రసాద్,డాక్టర్. షేఖ్ షాహిన్, రోటరీ క్లబ్ ఎం.ఎం సక్సేనా ప్రభాకర్, డిప్యూటీ డి ఈ ఎం ఓ మరియమ్మ, హెచ్ ఇ ఆర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## అరవపల్లి గుడి హుండీ తనిఖీ



రేపల్లే, మేజర్‌న్యూస్: రేపల్లె మండలం అరవపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ బాల కోటేశ్వర స్వామి వారి దేవాలయం నందు గల హుండీని రేపల్లె తనిఖీదారు ఎస్ కుమార్ బాబు పర్యవేక్షణలో గురువారం లెక్కింపగా 69883 /రూపాయలు వచ్చి యున్నవని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి దీవి వెంకట అప్పలాచార్యులు తెలిపారు.గత సంవత్సరము కన్నా రూ 34241/ అధికముగా వచ్చియున్నవన్నారు.మహాశివరాత్రి సందర్భంగా వచ్చు కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు నకు సదరు దేవస్థానం ఆవరణలో బహిరంగ వేలము పాట నిర్వహించగా అందు కొబ్బరి చిప్పలు పోగుచేసుకొనే హక్కు రూ 39000/ రూపాయలకు హెచ్చుబాట వచ్చి ఉన్నది ఇది గత సంవత్సరము కన్నా 11 వేల రూపాయలు అధిక ఆదాయం వచ్చిందని తెలిపారు.దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉప కమిషనర్ కె బి శ్రీనివాసరావు స్వామివారిని దర్శించుకుని 26.02. 2025 న జరుగు మహాశివరాత్రి ఉత్సవముల సందర్భమున తిరునాళ్ళ కు, సదరు స్వామి వారి దర్శనం నిమిత్తము దేవాలయమునకు వచ్చు భక్తులకు సౌకర్యములను కల్పించుట క్యూలైన్లు ఏర్పాటు తదితర విషయములను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు కొమ్మూరు సత్యనారాయణ శర్మ, ఆలయ అర్చక స్వామి రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# భూసార రసాయన పరీక్షలపై అవగాహన




రేపల్లే, మేజర్‌న్యూస్: సాయిల్ కెమికల్ ఎనాలిసిస్ అనేది నేలలోని రసాయన లక్షణాలను విశ్లేషించడానికి ఉపయోగించే పద్ధతుల సమితి అని ప్రముఖ మృత్తికా రసాయన విశ్లేషణ నిపుణులు ప్రొఫెసర్ సింగంశెట్టి ముత్తా రెడ్డి సూచించారు. గురువారంస్థానిక ఏ బి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో భూసార రసాయన పరీక్షలు అనే వర్క్ షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సింగంశెట్టి మాట్లాడుతూ పీహెచ్ విశ్లేషణ నేల యొక్క పీహెచ్ స్థాయిని కొలవడం అన్నారు.పోషకాల విశ్లేషణ నేలలోని నైట్రోజన్, ఫాస్ఫరస్, పొటాషియం వంటి పోషకాల స్థాయిలను కొలవడం అని తెలిపారు. లోహాల విశ్లేషణ నేలలోని భారీ లోహాల స్థాయిలను కొలవడం అన్నారు.నీటి శుద్ధి విశ్లేషణ నేలలోని నీటి శుద్ధిని విశ్లేషణ చేయటం అని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సీ రవిచంద్రకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తమ గ్రామాలలోని మట్టిని తీసుకొని వచ్చి వాటి భూ సార పరీక్షలు చేసారని పేర్కొన్నారు . ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల రసాయన శాస్త్ర అధ్యాపకురాలు కే. అనూష మాట్లాడుతూ రైతులకు సారవంతమైన, పోషకాలతో కూడిన నేలకు రసాయన పరీక్షల ద్వారా నైట్రోజెన్, భాస్వరం పోటాష్ యొక్క లభ్యత కనుగొని ఫలప్రధమైన వ్యవసాయం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ విభాగాధిపతి బి.కోటేశ్వరరావు, రసాయన శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ వి. వి. రవీంద్ర విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎఫ్ నేత కెఎస్ లక్ష్మణరావును ఎమ్మెల్సీగా గెలిపించాలి



రేపల్లే, మేజర్‌న్యూస్: కార్మిక, ప్రజా ఉద్యమాలకు అండగా నిలబడే పిడిఎఫ్ నేత కెఎస్.లక్ష్మణరావును కృష్ణ-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా ఉద్యోగ-కార్మిక సంఘాలు మద్దతిచ్చి మరోసారి గెలిపించుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్, ప్రధాన కార్యదర్శి సిహెచ్.మజుందార్ లు పిలుపునిచ్చారు. గురువారం కార్మిక వర్గ సమస్యలు పిడిఎఫ్ ఎమ్మెల్సీల కృషి అనే ఎజెండా మీద సిఐటియు రేపల్లె నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ ప్రజల గొంతుకగా,ప్రజాఉద్యమాలను బలపరుస్తు 2007 నుండి పిడిఎఫ్ పేరుతో రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక,కాంట్రాక్ట్,అవుట్సోర్సింగ్ ఉద్యోగులు,రైతులు వివిద ప్రజ సంఘాలు సమస్యలు మీద శాసన మండలిలో పిడిఎఫ్ శాసనమండలి సభ్యులు పనిచేస్తున్నారని తెలిపారు.ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితుల్లో ప్రజ ఉద్యమాలు, విద్యార్థి,యువజన,రైతు ప్రజ సమస్యలు వినిపించే గొంతిక పిడిఎఫ్ మాత్రమే కావున విశాలంగా ఉన్న కార్మికవర్గం మద్దతు ఇచ్చి మరో సారి శాసన మండలిలో మన మన గొంతుకను వినిపించే కేఎస్.లక్ష్మణరావు ని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు వివిధ సంఘాల నేతలు బాపట్ల జిల్లా నాయకులు ఎన్.బాబురావు, కెవి.లక్ష్మణరావు,యు. రామకృష్ణ, డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహాసభకు బాపట్ల జిల్లా ఏఐవైఎఫ్




బాపట్ల, మేజర్‌న్యూస్: ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలకు శ్రీకాకుళం కు బయలుదేరిన బాపట్ల జిల్లా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మేకల బిజిలి బాబు, ఏఐవైఎఫ్ రాష్ట్ర మాజీ నాయకులు తన్నీరు సింగరకొండ, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు పొట్లూరి చంద్రశేఖర్, ఇండ్ల ఏసుబాబు, ఇండ్ల రాజేష్, కోట నాగరాజు రెడ్డి తదితరులు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో టిడిపి ప్రభుత్వం ముందుంటుందని రేపల్లె నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము నిరూపించారు. నిజాంపట్నం మండలంలోని కూచినపూడి పంచాయతీ కొత్త ఎస్టి కాలనీకి చెందిన గుణ్ణం ఆదిలక్ష్మి మృతి చెందగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మరియు శివ ప్రసాద్ ఆదేశాల మేరకు గురువారం మృతదేహం వద్దకు వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట టిడిపి నాయకులు నల్లపాటి ఎల్లయ్య, గాదే అనిల్, యానాది సంఘ పెద్దలు ఉన్నారు.

## సీనరేజ్ వివాదాన్ని పరిశీలించిన అధికారులు



బల్లికురవ, మేజర్‌న్యూస్: బల్లికురవ మండలం కొణిదెన రెవిన్యూ పరిధిలోని నాలుగు గ్రామపంచాయతీలకు సంబంధించిన సీనరేజ్ వివాదమునకు సంబంధించి గురువారం జిల్లా అధికారులు పరిశీలించారు.పాత మల్లాయపాలెం గ్రామ పంచాయతీ నందు జిల్లా గ్రామ పంచాయతీ అధికారి ప్రభాకర్ రావు చీరాల ఆర్డీఓ చంద్రశేఖర నాయుడు గారు మైనింగ్ ఏడి మరియు సర్వే ఏడి హాజరైనారు.వివాదమునకు సంబంధించిన విషములపై సంబంధిత సర్పంచులు వివరణ మరియు అభియోగాలు తీసుకొని వివాదము పరిష్కారం కావడానికి కృషి చేస్తామని తెలిపారు.

## విద్యార్థులకు నగదు అందజేత



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉలవపాడు మండలం వీరేపల్లి ఆదర్శ పాఠశాల లో 8,9,10 తరగతుల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు ఎం. లాస్య,సాయి లక్ష్మి జస్వంతి ,సి.హెచ్ దాక్షాయని విద్యార్థులకు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ బి నిర్మలా కుమారి ప్రగతి విద్యా జ్యోతి స్కీమ్ ద్వారా ఒక్కొక్కరికి 5000 నగదును గురువారం అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి విద్యార్థులు రేపటి భావి పౌరులని,చదువులో మంచి ప్రావీణ్యత సాధించి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆమె కోరారు. విద్యార్థులకు ఉన్నత విద్య,విదేశీ విద్య కొరకు ఏపీజీబీ వారు విద్యా ఋణాలు కల్పిస్తుందని, విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసులు,బ్యాంకు సిబ్బంది తేజస్విని,సత్య లక్ష్మి, శివారెడ్డి,జ్యోతి, సురేష్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రితో చర్చిస్తా..

**మొదటి పేజీ తరువాయి** సంబంధించి షాపుల అద్దెల బకాయిలు వడ్డీలతో సహా లక్షల రూపాయలు అద్దెలు చెల్లించాలని అధికారులు ఒత్తిడి చేస్తున్న అంశాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆకస్మికంగా గత నెల 28న నగరపాలకసంస్థ అధికారులు, పోలీస్ బలగాలతో బలవంతంగా దుకాణ దారులను ఖాళీ చేయించడం, వ్యాపారులు కలెక్టరేట్‌ను ముట్టడించడం, అనంతరం శాసనసభ్యుని సంప్రదించిన వ్యాపారానికి అనువుగా ఉండేలా షాపులను సరిచేయాలని కోరారు. దీనికి శాసనసభ్యులు దామచర్ల జనార్ధన స్పందిస్తూ కోవిడ్ కాలాన్ని సంవత్సరానికి తగ్గించేందుకు ముఖ్యమంత్రితో మాట్లాడతానని హామీ ఇచ్చారు. అదే విదంగా చిరు వ్యాపారులకు మార్కెట్ లోపల షెడ్లు వేయించే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ మార్కెట్ పరిసరాలలో ఆక్రమణలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సూచించారు. ఏవరికి ఇబ్బంది లేకుండా చూస్తానని వ్యాపారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్



వేమూరి సూర్యనారాయణ, కమిషనర్ వెంకటేశ్వరరావు, నగర పార్టీ అధ్యక్షులు కొఠారి నాగేశ్వరావు, కార్పొరేటర్ శైలజ, బండారు మదన్, గుంటూరు రాంబాబు, మున్సిపల్ సిబ్బంది, వ్యాపారాలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి అప్పులు ప్రభుత్వంపై పెనుభారం

**మొదటి పేజీ తరువాయి** ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన అధికారులకు తక్షణమే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి నిర్లక్ష్య పాలన ప్రజలకు శాపంగా మారిందన్నారు. సంక్షేమ పథకాల పేరుతో వైసిపి అధికారం చేజిక్కించుకొని ప్రజలను బురిడీ కొట్టించారని మండిపడ్డారు. విచ్చలవిడిగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ప్రజలపై భారాలు మోపిందని దుయ్యబట్టారు. అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. ఆరు నెలల కాలంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసి సంక్షేమ రాజ్యానికి బాటలు వేసిందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇప్పటికే కొన్ని పథకాలు అమలు చేశామన్నారు. త్వరలో సూపర్ సిక్స్ పథకాలన్నీ ప్రజలకు అందించేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించారు.

## ఎస్.వి.రావుకు నివాళి

జొన్నతాళి గ్రామ సర్పంచ్ శానంపూడి నాగేంద్రమ్మ భర్త ఎస్.వి.రావు పార్థివదేహానికి ఎమ్మెల్యే ఏలూరి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఎస్వి రావు మృతి కుటుంబానికి తీరనిలోటని అన్నారు. విశ్రాంత భీమా అధికారిగా పార్టీ నేతగా ప్రజలకు ఎనలేని సేవ చేశారని గుర్తు చేశారు. గ్రామాభివృద్ధిలో కీలకభూమిక పోషించారని పేర్కొన్నారు.

## అగ్ని ప్రమాదంపై ఎమ్మెల్యే ఏలూరి ఆరా

పర్చూరు టిడిపి బీసీ సెల్ నేత కోడూరి శేషబ్రహ్మాచారి టింబర్ డిపో షార్ట్ సర్క్యూట్‌పై ఎమ్మెల్యే ఏలూరి బ్రహ్మంతో ఫోన్లో మాట్లాడారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంపై విచారం వ్యక్తం చేశారు. బ్రహ్మాన్ని ఓదార్చారు.

# స్కూల్ బస్సు ఢీకొని మహిళ మృతి





మద్దిపాడు, మేజర్‌న్యూస్ : స్కూల్ బస్సు ఢీకొని మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని వెల్లంపల్లి తాళ్లూరు రహదారిపై కొలచన కోట సమీపంలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. ఎస్సై శివరామయ్య తెలిపిన సమాచారం ప్రకారం కొలచనకోట గ్రామానికి చెందిన మోరబోయిన సుబ్బారావు తన భార్య రాములు తో కలిసి పొలంలో గడ్డి కోసుకొని టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై కొలచనకోట. గ్రామానికి వెళు తుండగా మల్లవరం నుండి మద్దిపాడు వైపు వచ్చే నారాయణ స్కూలుకు సంబంధించిన బస్సు అతివేగంగా అజాగ్రత్తగా తోలి వెనుక వైపు నుండి ఢీకొనడంతో భార్య భర్తలు కింద పడిపోయారు. ఈ క్రమంలో వారిని 108 ద్వారా ఒంగోలు జిజిహెచ్ తరలిస్తుండగా మార్గమధ్యంలో భార్య రాములు (46) మృతి చెందినట్లు సమాచారం. మద్దిపాడు ఎస్ఐ శివరామయ్యకు అందటంతో ఆయన ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం బస్సు డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# మోటార్ సైకిళ్లు దొంగలు అరెస్ట్

## నాలుగు లక్షల విలువ చేసే సొత్తు రికవరీ




సింగరాయకొండ మేజర్ న్యూస్ : ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు యువకులను పట్టుకొని వారి వద్దనున్న ఆరు మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ.సిహెచ్ హజరత్తయ్యా తెలిపారు. గురువారం సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం లో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాల లక్ష్యంగా చోరీ చేస్తున్న ముఠా గుట్టును రట్టు చేశారు. ఈ చోరీలకు పాల్పడుతున్న కందుకూరు పట్టణంలోని బండ పాలెం కు చెందిన నీలి శెట్టి శ్రీనివాసులు, యనమల దినేష్ ఈ ఇద్దరు యువకులు జలషాలకు బానిసై వీరు ఓ ముఠాగా ఏర్పడి ఈ తరహా చోరీలకు పాల్పడుతున్నారని చెప్పారు. వీరి వద్ద ఆరు ద్విచక్ర వాహనాలతో పాటు సెల్ ఫోన్లు తో స్వాధీనం చేసుకోవడం జరిగిందని, నాలుగు లక్షలు విలువచేసే సొత్తు ను రికవరీ చేసినట్లు తెలిపారు. వీరిని కందుకూర్ ప్లైఓవర్ వద్ద అదుపులోనికి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కేసును త్వరగా చేదించిన పోలీసులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బి మహేంద్ర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రానైట్ పరిశ్రమను ఆదుకుంటాం

**మొదటి పేజీ తరువాయి** మరింత పారదర్శకంగా పారిశ్రామిక విధానాన్ని అమలు చేయాలని వ్యాపారులు కోరారు. అదే విధంగా విద్యుత్ రాయితీతో పాటు వివిధ రకాల పారిశ్రామిక రాయితీలనూ కల్పించి గ్రానైట్ పరిశ్రమను ఆదుకోవాలని అసోసియేషన్ ప్రతినిధులు మంత్రికి విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ సానుకూలంగా స్పందించారు. గ్రానైట్ పరిశ్రమను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు.

# అమ్మనబ్రోలులో చోరీ



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు డూప్లికేట్ తాళంతో ఇంట్లోకి చొరబడి బంగారు ఆభరణాలు నగదు ఎత్తుకెళ్లారు. బాధితుడు పోలీసులు తెలిపిన వివరాల మేరకు అమలపురం గ్రామంలోని రైల్వేస్టేషన్ ప్రాంతానికి చెందిన దంప తులు రావినూతల సురేష్ ఆటోడ్రైవర్‌గా తిరుపతమ్మ అంగన్వాడి ఆయాగా పనిచేస్తున్నారు. గురువారం ఉదయం సురేష్ ఆటో తీసుకొని ఒంగోలు వెళ్లారు తిరుపతమ్మ స్థానిక అంగన్వాడీ కేంద్రంలో విధులు నిర్వహిం చేందుకు తమ ఇంటికి తాళం వేసి వెళ్ళింది. మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు డూప్లికేట్ తాళంతో ఇంటి తాళంతో పాటు బీరువా తాళాలను తెరచి బీరువాలో దాచిన 30 గ్రాముల బంగారు చైన్ బుట్ట కమ్మలు పలు వెండి వస్తువులతో పాటు 25 వేల నగదును ఎత్తుకెళ్లారు. అంగన్వాడీ కేంద్రంలో విధులు ముగించుకొని మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వచ్చిన తిరుపతమ్మ ఇంటి తాళం తీసినట్లు గుర్తించి లోపలికి వెళ్లి చూడగా బీరువాలో ఉండాల్సిన బంగారు ఆభరణాలు నగదు లేకపోవడంతో చోరీ జరిగినట్లు గుర్తించి యజమాని సురేష్కు తెలపడంతో ఆయన స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు ఎస్సై శ్రీకాంత్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు క్లూస్ టీం వేలిముద్రలను సేకరించారు చోరీకి పాల్పడింది స్థానికులుగా అనుమానిస్తున్నారు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# దోమల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు

టంగుటూరు మేజర్ న్యూస్: టంగుటూరు గ్రామంలో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ముందస్తు చర్యలలో భాగంగా దోమల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు టంగుటూరు మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు పేర్కొన్నారు. టంగుటూరు లోని అంబేద్కర్ నగర్ కాలనీలో గురువారం రాత్రి సైడ్ కాలవలలో దోమల నిర్మూలనకు ఫాగింగు కార్యక్రమాన్ని బెల్లం జయంత్ బాబు, గ్రామ సర్పంచ్ మద్దిరాల మమత చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక జనాభా కలిగిన టంగుటూరు గ్రామంలో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా గ్రామంలో పారిశుధ్యం పై అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. గ్రామంలోని అన్ని ప్రాంతాలలో కాలువలలో పూడికలు తీసి దోమల నిర్మూలనకుఫాగింగ్ చేస్తున్నట్టు తెలిపారు. ఎప్పటికప్పుడు గ్రామపంచాయతీ పారిశుధ్య సిబ్బంది రోడ్లమీద చెత్తాచెదారాన్ని తొలగించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుటకు కృషి చేస్తుందని తెలిపారు. సర్పంచ్ మద్దిరాల మమత మాట్లాడుతూ గ్రామంలో ని ప్రతి ఒక్కరూ పంచాయతీ సిబ్బందికి సహకరించి తమ ఇళ్ళ ముందు పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధులు రాకుండా చూసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి హరిబాబు, పంచాయతీ పాలకవర్గం సభ్యులు మక్కిన కోటేశ్వరరావు, కామని వెంకట్రావు, నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు, జక్కుల శ్రీను, కారుమంచి అనిల్, దాము తోటి వంశీ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థులకు ట్రావెలింగ్ అలవెన్స్ మంజూరు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: ప్రత్యేక అవసరాలు గల విద్యార్థిని విద్యార్థులకు ట్రావెలింగ్ అలవెన్స్ కింద 33 వేల రూపాయలు మంజూరైన వని వాటిని చెక్కుల రూపంలో పంపిణీ చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీదేవి తెలిపారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఒక్కొక్కరికి మూడు వేల రూపాయలు చెక్కులు అందజేశారు. పాఠశాల చరిత్రలో ఎన్నడు లేనివిధంగా దివ్యాంగ విద్యార్థులకు ట్రావెలింగ్ అలవెన్స్ మంజూరు కావడం జరిగిందన్నారు. ఈ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా లక్ష రూపాయలు తో ర్యాంపులు ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి వచ్చినట్లు తెలిపారు. పాఠశాలలో స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు బాలాజీ నేతృత్వంలో విద్యార్థులకు మంచి తోడ్పాటు విద్య అందించడం విశేషం. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫస్ట్ అసిస్టెంట్ డి సాయి కిషోర్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ బాలాజీ తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.


**నగరపాలక సంస్థ కార్యాలయము - ఒంగోలు**

**వేలం నోటీసు**

ఈ కార్యాలయము ఆర్.ఓ.సి. నెం. 2806/2022-ఎ1, తేది. 4-2-2025 మేరకు ఒంగోలు నగరపాలక సంస్థ యాజమాన్యం నందు గల శ్రీ దామోదరం సంజీవయ్య కూరగాయల మార్కెట్‌లోని పాత చేపల మార్కెట్ నందలి షాపులు, రంగారాయుడు చెరువు వద్ద గల గాంధీ పార్కు ప్రాంగణంలోని బోట్ క్లబ్ వద్ద గల ఆర్.సి.సి. హట్స్, అద్దంకి బస్టాండ్ మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్, శ్రీ దామోదరం సంజీవయ్య కూరగాయల మార్కెట్ నందలి ఆఫీసు కాంప్లెక్సు భవనము, రీటైల్ షాపులు, ఘోష్ హాస్పిటల్ మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్సు నందిలి షాపు రూములు లీజుకు ఇచ్చుటకు తేది. 15-02-2025న ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయము నందు వేలం / టెండర్ కం బహిరంగ వేలం షరతులకు లోబడి నిర్వహించబడును. ఇతర వివరముల కొరకు అన్ని ప్రభుత్వ కార్యాలయముల నోటీసు బోర్డు నందు గాని ఒంగోలు నగర పాలక సంస్థ కార్యాలయపు నోటీసు బోర్డు నందు ఉంచబడిన వేలం నోటీసు ద్వారా తెలుసుకొనవచ్చును. మరియు కార్యాలయ పనివేళలలో రెవెన్యూ విభాగము నందు సంప్రదించగలరు.

కమీషనరు

**ఒంగోలు నగరపాలక సంస్థ**

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి గెలుపు ఏకపక్షంగా ఉండాలి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు ఏకపక్షంగా ఉండేవిధంగా కార్యకర్తలు చిత్తశుద్ధితో పని చేయాలని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనం దబాబు అన్నారు. గురు వారం వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో కూటమి పార్టీ ముఖ్య నాయ కుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఓటర్లను గ్రామాల వారీగా గుర్తించి ప్రతి ఓటరును కలుసుకో వాలన్నారు.ఆదిశగా పనిచేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఎమ్మె ల్సీ ఎన్నికల పరిశీల కులు వంగ సాంబిరెడ్డి మాట్లా డుతూ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పనిచేయా లన్నారు.అలపాటి రాజేంద్రప్రసాద్ నామి నేషన్ కార్యక్రమానికి పార్టీ శ్రేణు లు తరలిరావాల న్నారు. అదేవిధంగా ఆయన గెలుపు కోసం కూటమి పార్టీ నాయకులు పని చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జొన్నల గడ్డ విజయబాబు, మండల పార్టీ అధ్యక్షులు దండే సుబ్బారావు,జనసేన పార్టీ నాయకులు, చావలి సర్పంచ్ విష్ణుమొలకల శ్రీనివాసరావు, బిజెపి నాయ కులు మంద జనార్ధన్,షేక్ అనీఫ్,దాది లక్ష్మణ రావు,అమ్మిశెట్టి కిషోర్, మన్నే పసి,వేల్పుల రవి,ఉక్కుర్తి నాగేశ్వం ´రావు(నాగయ్య), దొప్పలపూడి సుధాకర్, వేల్పుల జయప్రకాష్, కుచ్చెళ్లపాడు సర్పంచ్ వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే నరేంద్రవర్మరాజు



బాపట్ల, మేజర్‌న్యూస్: ఉమ్మడి గుంటూరు - కృష్ణ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో గురువారం బాపట్ల పట్టణంలో,బాపట్ల మండలం నందిరాజుతోట గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు రూపాన ందరెడ్డి,బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, బాపట్ల మండలం అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, నందిరాజుతోట గ్రామ పార్టీ అధ్యక్షులు కందుల బాల కోటేశ్వరరావు, మారీదు వెంకటేశ్వర్లు, సబ్బినేని కిషోర్, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలకు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధారణపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన సిఐ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపితే ప్రమాదకరమని ద్విచక్ర వాహనదారులను హెచ్చరించి 100 మంది ద్విచక్ర వాహనదారులతో చలానా కట్టించారు సిఐ కే రాంబాబు. బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బాపట్ల పట్టణ పరిధిలో సిబ్బందితో విస్తృతంగా హెల్మెట్ పై స్పెషల్ డ్రైవ్ పాత బస్టాండ్ సెంటర్ నందు సీఐ, ఎస్సై విజయ్ కుమార్ సిబ్బందితో హెల్మెట్ డ్రైవ్ నిర్వహించి, హెల్మెట్ లేని వారిని గుర్తించి, వందమంది ద్విచక్ర వాహనదారులకు పెనాల్టీలు విధించి హెల్మెట్ కొనుక్కొని వచ్చిన వారిని పంపించారు. ఈ సందర్భంగా సిఐ రాంబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపే సమయంలో తలకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేసేవారు హెల్మెట్ ధారణ చేయకపోవడం వలన ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని, హెల్మెట్ లేక పోవుట వలన తమ విలువైన ప్రాణాలను కోల్పోవడం జరిగిందని, కావున తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవడానికి హెల్మెట్ చాలా అవసరమని, ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని తెలియజేస్తు అవగాహన కల్పించామన్నారు.

## రైతులు ఇన్సూరెన్స్ చేయించుకోండి: బి.కృష్ణకిశోర్



కర్లపాలెం, మేజర్‌న్యూస్: వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఎన్ఎఫ్ డి పి మత్సశాఖ ఆధ్వర్యంలో అక్వా రైతులకు అక్వా ఇన్సూరెన్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ కిశోర్ మాట్లాడుతూ వరదలు, ప్రకృతి వైపరీత్యాలు ,కాలుష్యం వల్ల రొయ్యలు చనిపోయి రైతులు నష్టాల బారిన పడుతుంటారన్నారు.దీనిని అధికమించేందుకు రైతులు ఇన్సూరెన్స్ చేసికోవలసి ఉంటుందన్నారు. హెక్టార్లకు 25 వేలు ,4 హెక్టార్లకు గరిష్టంగా 1 లక్ష రూపాయలు వరకు నష్టం వాటిల్లినప్పుడు ఇన్సూరె న్స్ వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నక్సా రాష్ట్రకో ఆర్డినేటర్ కె.కిరణ్,ఎన్ యఫ్‌డిపి సీనియర్ కన్సల్టెంట్ షేక్ సల్మా ,నిజాంపట్నం ఏ డి సైదా నాయక్, అల యన్స్ ఇన్సూరెన్స్ ఆషారాణి, న్యూ ఇండియా ఏష్యురెన్సు అనిత ,బైలయ్య ,మత్సశాఖ సిబ్బంది కిషోర్ రెడ్డి, షేక్ సద్దాం హుస్సేన్ పాల్గొన్నారు.

## పుష్పాలంకరణ వేడుకకు హాజరైన అవులూరి



పొదిలి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని రామనగర్‌లో గురువారం జరిగిన పోకల కోటేశ్వరావు కుమార్తె పుష్పాలంకరణ కార్యక్రమానికి తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అవులూరి ఎలమంద, టిడిపిమండల నాయ కులు ముని శ్రీనివాసులు హాజరయ్యారు. అనంతరం చిన్నారికి అక్షింతలువేసి ఆశీర్వదించారు.

## పోలింగ్ కేంద్రం పరిశీలించిన ఆర్డీఓ



బాపట్ల, మేజర్‌న్యూస్: పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రం ఆర్డీవో పి. గ్లోరియా, పట్టణ సీఐ కె రాంబాబు, మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి, తహశీల్దారు, ఎన్నికల రిటర్నింగ్ అధికారి సలీమా గురువారం పురపాలక ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. పోలింగ్‌కు ఎలాంటి అవాంతరాలు రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని అధికారులకు ఆర్డిఓ సూచించారు. పోలింగ్ కేంద్రంలో మెడికల్, లైటింగ్ ఏర్పాట్లు చేయాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డిజిటల్ అసిస్టెంట్లు కంప్యూ టర్ ఆపరేటర్లు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



కనిగిరి, మేజర్‌న్యూస్: ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి బైపాస్ సర్జరీ విజయవంతం అయ్యి సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని కొత్తూరు లోని అభయాంజనేయ స్వామి ఆలయంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి టీడీపి శ్రేణులతో కలిసి కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు .త్వరగా కోలుకొని ప్రజా సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో టీడీపి పట్టణ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి ,పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మనేని వెంకటరెడ్డి ,బారా ఇమామ్ ,అరుణ ,తులసి ,పార్వతి ,దొరసాని తదితరులు ఉన్నారు .

## షూటింగ్ ఛాంపియన్ అనురాధకు సన్మానం





కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం ఎత్రావారిపాలెం గ్రామానికి చెందిన పిట్టు సుబ్బారెడ్డి నాగలక్ష్మి దంపతుల కుమార్తె అనురాధరెడ్డి నేపాల్ ఇట్ హర్ లో జరిగిన సెకెండ్ ఏషియన్ షూటింగ్ బాల్ ఛాంపియన్ షిప్ 2025 ఇండియా -నేపాల్ టీం మధ్య జరిగిన పోటీలలో ఇండియా గెలుపొంది గోల్డ్ మెడల్ సంపాదించింది. ఈ టీమ్ లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి అనురాధ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర్లపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అనురాధ రెడ్డిని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజు ,ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు రూపానందరెడ్డి, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబిరెడ్డి , తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు ఏపూరి భూపతిరావు, నక్కల వెంకటస్వామి,పిట్ల వేణుగోపాల్ రెడ్డి, చీరాల శ్రీనివాసరెడ్డి,గొట్టిపాటి శ్రీకృష్ణ,చిలకల సురేంద్ర,షేక్ కరిముల్లా తదితరులు అభినందించారు. భవిషత్ లో మరిన్ని పథకాలు సాంధించాలని ఆశీర్వదించారు. ఎత్రావారిపాలెం గ్రామ సర్పంచ్ ప్రత్యేకమైన వాహనంలో అనురాధరెడ్డిని ఊరేగింపు చేసి అభినందించారు.

## ఆలపాటిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి




కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఉమ్మడి గుంటూరు, కృష్ణ జిల్లాల ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు అన్నారు.కర్లపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కర్లపాలెం, పివి పాలెం తెలుగుదేశం పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్రవర్మరాజు మాట్లాడుతూ రాజేంద్రప్రసాద్ గెలుపొందితే బాపట్ల ప్రాంతానికి మేలు జరుగుతుందన్నారు.ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు రూపానందరెడ్డి, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాం బిరెడ్డి , తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు ఏపూరి భూపతిరావు, నక్కల వెంకటస్వామి, పిట్ల వేణు గోపాల్ రెడ్డి, షేక్ బాజి,షేక్ గఫూర్ ,బొడ్డుకురు విజయ ,ఎం.బుల్లియ్య, గొట్టిపాటి శ్రీకృష్ణ,షేక్ కరిముల్లా, బాలశంకర్ రెడ్డి,కుమ్మరికుంట దాస్,చీరాల శ్రీనివా సరెడ్డి, పఠాన్ అహ్మద్ బాష,మద్దాల ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు జీవం జీరో పావర్టీ పి-4 విధానం



బాపట్ల, మేజర్‌న్యూస్: దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకే జీరో పావర్టీ పి-4 విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ విజయానంద్ తెలిపారు. రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో గురువారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. పేదరికాన్ని రాష్ట్రంలో సమూలంగా నిర్మూలించాలనే దిశగా ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ చెప్పారు. జీరో పావర్టీ పి-4 విధానానికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో పనిచేయను ందన్నారు. ఎన్జీవోలు, ఎన్ఆర్ఐ లు, వ్యాపారస్తులు, స్థానిక నాయకులు, వివిధ రంగాలలో నిపుణులను భాగస్వామ్యం చేయడం, వారి నైపుణ్యం, వనరులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల నుండి అభిప్రాయాన్ని సేకరించడానికి ప్రశ్నపత్రం ద్వారా సర్వేను ప్రణాళికా విభాగం రూపొందిస్తుందన్నారు. ఫిబ్రవరి 7 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించే సర్వేలో పౌరులను భాగస్వామ్యం చేసే లక్ష్యంతో మార్గదర్శకాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. పేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యమని ఆయన వివరించారు. ప్రతి ఇంటిని ప్రగతి ప్రగతి పథంలో నడిపించడం, వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. స్వర్ణాంధ్ర విజన్-2047 కొరకు నియోజకవర్గ స్థాయిలో ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆయన పలు సూచనలు చేశారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సర్వే శరవేగంగా పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, సిపిఓ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించడంపై అవగాహన కల్పించండి




కర్లపాలెం, మేజర్‌న్యూస్: వాహన దారులు హెల్మెట్ దరించడంపై అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు.కర్లపాలెం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ నేర నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమన్నారు.వ్యాపార సముదాయాలు,కూడలి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.రోడ్డు ప్రమాదాలను తగ్గించడంపై దృష్టి సారించాలన్నారు.పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు.స్టేషన్ రికార్డులను పరిశీలించారు. ఎస్ఐ రవీంద్రకు పలు సూచనలు చేశారు. ఎస్పీ తుషార్ డూడి వెంట ట్రైనీ డిఎస్పీ అభిషేక్, బాపట్ల రూరల్ సర్కిల్ సిఐ హరికృష్ణ, కర్లపాలెం ఎస్.ఐ రవీంద్ర, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 20 నుండి 26 వరకు సూరేపల్లిలో స్వామివారి ఉత్సవాలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం సూరేపల్లి గ్రామంలో ఈనెల 20వ తేదీ నుండి మహాశివరాత్రి రోజు వరకు, మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భారీ ఎత్తున రకరకాల వేషధారణలతో విద్యుత్ అలంకరణ ప్రభలతో,వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసే కళాకా రులతో,జెయింట్ వీల్ మరియు ఎగ్జిబిషన్ లతో శివరాత్రి మహోత్సవం ఘనంగా నిర్వహించబడు తుందని నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాలకు విచ్చేయు భక్తులకు అల్పాహారం, భోజనవసతులు కల్పించబడు తొందరే వారు పేర్కొన్నారు . ఇక్కడ ఉన్నటువంటి స్వామివారి శివలింగం, వాయులింగం అవటం వలన ప్రతి ఒక్కరు తమ స్వహస్తాలతో స్వామివారికి అభిషేకం చేసుకొనవచ్చునని తెలిపారు.ఇచ్చట ఎటువంటి కానుకలు స్వీకరించబడవని నిర్వాహకులు పేర్కొన్నారు.

## మత్తు విమోచిత భారత దేశంకై మాస్టర్ వాలంటీర్ ప్రత్యేక శిక్షణ



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ వేదిక నందు, మత్తు విమోచిత భారత దేశం కార్యక్రమం లో భాగంగా, మత్తు నియంత్రణ, జీవిత నైపుణ్యాలు మీద జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా యంత్రాంగం, సామజిక రక్షణ జాతీయ సంస్థ సామజిక న్యాయం, సాధికారిక మంత్రిత్వ శాఖ, గ్రీన్ వాలీ ఫౌండేషన్, విశాకపట్నం వారి సమన్వయం తో 100 మంది మాస్టర్ వాలంటీర్స్ కి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య శాల సిబ్బంది, వైద్యులు, పోలీస్ శాఖ, ఎక్సైజ్ శాఖ, జిల్లా వైద్య అధికారి, జిల్లా విద్యా అధికారి, దివ్యాంగులు సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి. అర్చన పాల్గొని అవగాహన కల్పించారు.

ఒంగోలు పార్లమెంటు సభ్యుని ఆపరేషన్ విజయవంతం కావాలని కోరిన బిజెపి నాయకుడు

## ఒంగోలు ఎంపి మాగుంటకు ఆపరేషన్ విజయవంతం కావాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంటు సభ్యులు శ్రీ మాగుంట శ్రీనివాసులు గారికి చెన్నై అపోలో హాస్పిటల్ లో నిర్వహిస్తున్న బైపాస్ శస్త్ర చికిత్స విజయవంతం కావాలని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నాను భారతీయ జనతా పార్టీ గిద్ద లూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నా ఇద్దరు పిల్లలు జాగ్రత్త అంటూ

## ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన తండ్రి



చీమకుర్తి, మేజరన్యూస్: కుటుంబ కలహాల నేపద్యంలో భర్త గంగవరపు శీను (35) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన చీమకుర్తి మండలంలోని ఏలూరి వారిపాలెం గ్రామంలో జరిగింది. ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న మృతుడు గంగవరపు శీను జేబులో ఆరు పేజీల సూసైడ్ లెటర్ దొరికిందని, సూసైడ్ లెటర్ లో తన చావుకు కారణం తన భార్య అత్తమామలు గురించి, నా ఇద్దరు చిన్న పిల్లలు జాగ్రత్త అంటూ... లేఖలో ఉందంటూ మృతుడి అన్న గంగవరపు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ విషయాన్ని పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వగా చీమకుర్తి ఎస్సై కృష్ణయ్య సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుడి అన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఒంగోలు రిమ్సుకు తరలించి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణయ్య తెలిపారు.

# దొంగతనం కేసులో నిందితులు అరెస్ట్

### రూ.8 లక్షలు సొమ్ము స్వాధీనం



రేపల్లే, మేజర్‌న్యూస్: పలు దొంగతనము కేసులలో ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద నుండి ఎనిమిది లక్ష రూపాయలు విలువగల బంగారు ఆభరణాలు 1,50,000 నగదు స్వాధీనం పట్టుకున్నట్లు రేపల్లె డిఎస్పి ఏ శ్రీనివాస రావు బాపట్ల జిల్లా క్రైమ్ డిఎస్పి జగదీష్ నాయక్ లు తెలిపారు. గురువారం రేపల్లె పట్టణ సిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పలు దొంగతనం కేసులతో సంబంధం ఉన్న ఒక మైనర్ బాలుడును నిజాంపట్నం మండలం కు చెంది ప్రస్తుతం తెనాలి పట్టణంలో ఉంటున్న దాసరి నూతన్ బాబును అరెస్టు చేసినట్లు వారు తెలిపారు. గత ఏడాది నవంబరు 27వ తేదీన రేపల్లె పట్టణంలోని జగనన్న కాలనీలో పట్టపగలు జరిగిన దొంగతనం కేసుకు సంబంధించి..ఆకుల జగదీశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాపట్ల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా క్రైమ్ సీఐ జగదీష్ నాయక్ రేపల్లె డిఎస్పి ఏ శ్రీనివాసరావు సూచనల మేరకు సాంకేతిక పరిజ్ఞానంతో రేపల్లె పట్టణ సీఐ ఏ మల్లికార్జునరావు ఎస్ఐ రాజశేఖర్ క్రైమ్ సీఐ ప్రేమయ్య వారి సిబ్బందితో కలిసి నిందితులను అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారులు తెలిపారు వారి వద్ద నుండి నగదు బంగారు ఆభరణములు స్వాధీనపరచుకున్నట్లు సిఐలు తెలిపారు. దొంగతనం కేసులో చేదించి నిందితులను అరెస్ట్ చేసిన డీఎస్పీలతోపాటు సిఐలు ప్రేమయ్య మల్లికార్జున రావు ఎస్ఐ రాజశేఖర్ ఐటీ కోర్ సిబ్బంది కానిస్టేబుల్స్ రాజేష్ రాము పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు . అదేవిధంగా కేసు దర్యాప్తును వెంటనే పూర్తి చేసి నిందితులపై చార్జ్ షీట్ వేయవలసిందిగా జిల్లా ఎస్పీ రేపల్లె పట్టణ సీఐ మల్లికార్జునరావును ఆదేశించినట్లు తెలిపారు.

## ఓడిఎఫ్ మోడల్ గ్రామాలను పరిశీలించిన అధికారులు



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఓడిఎఫ్ ప్లస్ మోడల్ గ్రామాలను గురువారం నాడు జిల్లా అధికారులు ఏర్పాటుచేసిన అధికారుల బృందం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా చెత్త సంపద తయారీ కేంద్రాలను మరియు గ్రామంలోని డ్రైనేజీలను మరుగుదొడ్లను, సామూహిక మరుగుదొడ్లను పరిశీలించడం జరిగింది. ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా ఓడిఎఫ్ ప్లస్ మోడల్ విలేజ్ లను గుర్తించి, ఆ గ్రామాలలో ఓడిఎఫ్ ప్లస్ మోడల్ గా నిర్ణయిస్తూ గ్రామంలోని అన్ని రకాల పారిశుద్ధ్యం మరియు ఓడిఎఫ్ స్థితిగతులపై పరిశీలించిన పిమ్మట, స్థానిక గ్రామపంచాయతీ ద్వారా ఓడిఎఫ్ ప్లస్ మోడల్ గా తీర్మానం చేయించి, ఆయా గ్రామాలను మోడల్గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని, అందులో భాగంగానే ఓడిఎఫ్ ప్లస్ మోడల్ విలేజ్ లను పరిశీలించడం జరుగుతుందని పరిశీలన బృందంలోని అధికారి గిద్దలూరు ఎంపీడీవో జేసిహెచ్ చెన్నారావు తెలియజేశారు. ఈయన వెంట గిద్దలూరు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అనూష, మండల్ కోఆర్డినేటర్ బాబురావు, స్థానిక కొమరోలు ఇ ఒ ఆర్డీ బ్రహ్మయ్య, సర్పంచి రమణమ్మ, పంచాయతీ కార్యదర్శి రమణయ్య, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సమావేశం



తాళ్ళూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో . స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య కేంద్రం వైద్యురాలు మౌనిక ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు సమావేశంలో ఆరోగ్య కేంద్ర అభివృద్ధి కమిటీ చైర్మన్. ఎంపీపీ తాడికొండ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం అభివృద్ధి చెందాలన్న ఎక్కువ సంఖ్యలో ఓపీలు చూడాలన్న ఆశా కార్యకర్తలు సమిష్టి కృషితో పనిచేసి ఇంటింటికి వెళ్లి వ్యాధిగ్రస్తులను గుర్తించాలని అలాగే పరిసరాల పరిశుభ్రత గురించి ప్రతి ఒక్కరికి తెలియపరచాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. జడ్పిటిసి మారం వెంకటరెడ్డి మాట్లాడుతూ గత కరోనా టైంలో ఆశ కార్యకర్తలు ఎటువంటి భయభ్రాంతులకు గురికాకుండా ఇంటింటికి వెళ్లి వారి సేవలు అందించడంలో ప్రముఖ పాత్ర పోషించారని ఆయన తెలిపారు. డాక్టర్ మౌనిక మాట్లాడుతూ అభివృద్ధి కమిటీ ద్వారా ఆరోగ్య కేంద్రానికి అన్ని విధాలుగా సహకరిస్తున్న అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు. కు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. కార్యక్రమంలో పో శం శ్రీకాంత్ రెడ్డి ఎంపీడీవో దార హనుమంతు రావు తహసిల్దార్ ఇమ్మానియేల్ రాజు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ఆరోగ్య కేంద్రం సిబ్బంది. ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ఉపసంహరించుకోవాలి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో కార్మిక వ్యతిరేక కేంద్ర బడ్జెట్ కు నిరసన తెలియజేసి అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో మండల తహసిల్దార్ యు. విజయ భాస్కర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రైతు సంఘం కార్యదర్శి వై. పాపిరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత.కార్పొరేటుకు అనుకూల సంస్కరణలు తీసుకొచ్చి, కార్మికుల యొక్క పొట్ట కొడుతున్నారని,దేశంలో నూటికి 70 శాతం వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని వీరికి కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో , వ్యవసాయ కూలీలు, కౌలు రైతుల గురించి ప్రస్తావనే లేదని అన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు, కనీస మద్దతు ధరలకు సంబంధించి బడ్జెట్లో వాటి జాడేలేదని, విద్యా, వైద్య రంగానికి కూడా నిధులు కేటాయించటం బిజెపి పరిపాలనకు నిదర్శనం గా మారిందని,కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆంధ్ర ప్రజలను నిరాశకు గురి చేసిందని అన్నారు. విభజన హామీలను పక్కనపెట్టి ఆంధ్ర రాష్టానికి మొండి చేయి చూపించటం అన్యాయం అన్నారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మ బాలనాగయ్య, సిఐటియు మండల కార్యదర్శి జే నాగరాజు, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలల పాటు ఉపసర్పంచ్ సర్పంచ్‌గా బాధ్యతలు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలం లోని గొల్లపల్లి గ్రామ సర్పంచ్ వ్యక్తిగత కారణాలవల్ల మూడు నెలలు పాటు సెలవుపై వెళ్లారు. ప్రస్తుతం గ్రామానికి ఉప సర్పంచ్ గా వ్యవహరిస్తున్న కొండబోయిన రామలక్ష్మమ్మను సర్పంచ్ గా బాధ్యతలు నిర్వహిస్తారని మండల విస్తరణ అధికారి టి.సుకుమార్ వెల్లడించారు. పంచాయ తీలో పరిపాలన సౌలభ్యం కోసం ప్రకాశం జిల్లా డిపిఓ ఉత్తర్వులను జారీ చేసినట్లు విస్తరణ అధికారి తెలిపారు. మూడు నెలల పాటు రామలక్ష్మమ్మ ఇన్చార్జి సర్పంచ్‌గా వ్యవహరిస్తారని ఆయన తెలిపారు.

## ఇంటి పన్నులు వసూలు చేయాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఇంటి పన్నుల వసూలు ముమ్మరం చేయాలని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం మండలం యాజలి సచివాలయం, అంగన్వాడీ సెంటర్,కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పాతనందయపాలెం సచివాలయం ,కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ సమయపాలన పాటిస్తూ ,సర్వేలన్ని సకాలంలో పూర్తి చేయాలన్నారు. సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శులు వీరాస్వామిరెడ్డి, పావని, ఆరోగ్య సిబ్బంది ,సచివాలయ సిబ్బంది ,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడాపోటీల్లో కదిరిబాబురావు కళాశాల విద్యార్థులు



సిఎస్‌పురం,మేజర్‌న్యూస్:డాక్టర్ వైయస్ ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం అధ్వర్యంలో అన్నమయ్యజిల్లా రైల్వేకోడూరు అనంతరాజుపేటలో జరుగుతున్న అంతర ఉద్యానవన కళాశాలల క్రీడాపోటీల్లో మండలంలోని కదిరిబాబురావు ఉద్యాన కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జరుగుతున్న క్రీడలలో కళాశాలకు చెందిన క్రీడాకారులు అద్భుతంగా రాణించి విజేతలుగా నిలుస్తున్నారు.అదేవిధంగా క్రీడాపోటీల్లో పాల్గొన్న విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అన్నిరకాల క్రీడల్లో రాణిస్తు న్నారు. కళాశాల యాజమాన్యం క్రీడల్లో రాణించి కళాశాలకు మంచిగుర్తింపు తీసుకువస్తున్న క్రీడాకారులను అభినందిస్తున్నారు.

## చెరువుకట్టపై పిచ్చి చెట్లు తొలగింపు



సిఎస్ పురం,మేజర్‌న్యూస్: మండలకేంద్రమైన సిఎస్ పురంలోని చెరువుకట్టకు రహదారికి ఇరువైపులా పిచ్చిచెట్లు తీవ్రంగా పెరిగి ప్రమాదకరంగా ఉండటంతో పంచాయతీ సర్పంచ్ శ్రీరాంపద్మావతి,నీటిసంఘం చైర్మన్ తోటరామయ్య స్థానిక టిడిపి నాయకుల అధ్వర్యంలో చిల్లచెట్లు, ఇతర పిచ్చిచెట్లను ప్రొక్లెయినరుతో పూర్తిగా తొలగించారు. చెరువుకట్టమీద రహదారిపై పాదచారులు నడవడానికి వీలులేకుండా ఉండటం అంతేకాకుండా ఇటీవల ప్రమాదాలు జరుగుతుండటం చెరువులో పూర్తిగా నీరుచేరి ఉండటం వలన పిచ్చిచెట్లతో ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్న విషయాన్ని పలువురు నాయకుల దృష్టికి తీసుకురావడంతో ముందు జాగ్రత్తగా చెట్లు తొలగిం చారు. ప్రమాదకరంగా ఉన్న చెట్లు తొలగించడంపట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నిరుపేద కుటుంబం నుంచి నిర్ణయాత్మక శక్తిగా..

## స్ఫూర్తిదాయకం స్టువర్టుపురం వాసి దేవర శంకర్రావు జీవన గమనం

బాపట్ల, మేజర్‌న్యూస్: కారణాలేమైనా ఇప్పుడు మనం అంతగా చెప్పుకోవడం లేదు గానీ.. ఒకప్పుడు కష్టపడి పైకొచ్చిన వారి గురించి కథలు కథలుగా చెప్పుకునేవారు. అప్పటి తల్లిదండ్రులైతే మరీనూ.. అలా పైకొచ్చిన వాళ్లను ఒక రోల్‌మోడల్‌గా చూపిస్తూ పిల్లలకు పదేపదే హితబోధలు చేసేవారు. కానీ ఇప్పుడు కాలం మారింది. ఇప్పటి ఉదాహరణలు వేరు.. లక్ష్యాలు కూడా వేరే!. అయితే శ్రమజీవుల విజయ గాథలకు ఎప్పుడూ కాలం చెల్లదు. వాళ్ల గురించి తెలుసుకునే వారిలో స్ఫూర్తి రగలక మానదు. అలాంటి ఒక విశిష్ట వ్యక్తి గురించే సక్సెస్ స్టోరీ.

### స్టువర్టుపురం నుంచి మొదలు

అనగనగా స్టువర్టుపురం.. అదెక్కడా అంటారా. కచ్చితంగా అనరు.. మీరే కాదు ఎవరూ అనరు.. ఎందుకంటే ఆ ఊరి పేరు తెలియని వారెవరుంటారు చెప్పండి. ఒక నిరుపేద కుటుంబానికి చెందిన ఒక బాలుడు.. తండ్రి కోడిగుడ్లు అమ్మేవాడు. అయితే అప్పట్లో కోడిగుడ్ల అమ్మకం ఇప్పట్లా లాభసాటి వ్యాపారం కానే కాదు. కుటుంబ పరిస్థితుల రీత్యా తన చదువు ఆగిపోకుండా సాగిపోవడం కోసం రిక్షా తొక్కాడు. పగటి పూట స్కూల్.. మధ్యాహ్నం నుంచి రిక్షా లాగడం.. ఆకలేస్తే అన్నంలో ఉప్పు నీళ్లు కలుపుకొని తినడమే. అలాంటి పరిస్థితుల్లోనూ చదువు గొప్పతనం గుర్తించి అదే తనను కాపాడుతుందని భావించి అహర్నిశలూ శ్రమించాడు.. అంచెలంచెలుగా ఎదిగాడు. ఇప్పుడు ఓ జాతీయ బ్యాంకుకు డిప్యూటీ జోనల్ హెడ్‌గా వందలాది బ్రాంచీలకు పరిపాలనాధికారిగా పనిచేస్తూ నేటి యువతకు స్ఫూర్తిగా నిలిచారు.




కృషితో నాస్తి దుర్భిక్ష్యం అనే నానుడిని అక్షరాల నిజం చేసి చూపించిన యూనియన్ బ్యాంక్ డిప్యూటీ జోనల్ హెడ్ దేవర శంకర్రావు సక్సెస్ స్టోరీ మీకోసం.

### కుటుంబ నేపథ్యం

బాపట్ల మండలం స్టువర్టుపురం గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించిన దేవర శంకర్రావు చిన్నతనంలో అనేక ఇబ్బందులు చవిచూశాడు. ఒకపూట భోజనంతోనే విద్యార్థి దశను వెళ్లబుచ్చిన సందర్భాలే ఎక్కువ. అయితే చదువు పైన ఆసక్తి ఉంటే కష్టాలు ఆటంకం కానే కాదన్న రీతిగా చదివేది సర్కారు స్కూలైనా తగ్గేదేలే అన్నట్లుగా సాగేది ఈయన విద్యాభ్యాసం, తండ్రి కోడిగుడ్లు అమ్మగా వచ్చిన డబ్బు బతుకు బండి లాగడానికి ఏ మాత్రం సరిపోకపోవడంతో తాను ఒక పూట రిక్షా తొక్కి వచ్చిన డబ్బులతో కుటుంబానికి చేయూతగా నిలిచేవాడు. అయినా చదువుని ఏనాడు నిర్లక్ష్యం చెయ్యలేదు.

### ఆయన మాటల్లోనే...

'ప్రభుత్వ బడిలో అక్షరాభ్యాసం తరువాత కొంచెం పైతరగతికి వెళ్లాక హాస్టల్లోనే వసతి. ఆ హాస్టల్‌లో ఉన్నన్ని రోజులు మాత్రమే కడుపునిండా తిండి దొరికేది. మళ్లీ ఇంటికెళ్తే ఒకపూట భోజనంతో సరిపెట్టుకునేవాళ్ళం. ఆకలైతే వట్టి అన్నంలో ఉప్పు నీళ్లు కలుపుకొని తాగి ఆకలి తీర్చుకునే వాళ్ళం. అప్పట్లో వర్షం కోసం కర్రలకు కప్పలు కట్టి గ్రామాల్లో తిరగడం అనేది సంప్రదాయం. అలా మేము ఊరంతా తిరుగుతూ ఊరివాళ్లు ఇచ్చిన డబ్బులతో ఇల్లు గడిపే వాళ్ళం.. అలాగే గుళ్లో ప్రసాదం మాకు భోజనంతో సమానం. నాగులచవితినాడు పుట్టలో వేసిన కోడిగుడ్లను మేము ఆహారంగా తినేవాళ్ళం. కొన్నిసార్లు ఆకలికి తట్టుకోలేక రోడ్లపై పారేసిన కొబ్బరిచిప్పల నుండి కొబ్బరి తీసి తినేవాడిని, దాంతో కడుపు నింపుకున్న రోజులు ఇప్పటికీ గుర్తున్నాయి. 15 ఏట తొలిసారి ప్యాంటు వేసుకొని చెప్పులు తొడుక్కున్న సందర్భం. కానీ నేడు సంతృప్తికర స్థాయిలో ఉన్నా జీవితంలో మరిచిపోని సంఘటనలను అనేకం దాటి వచ్చాను కనుక నేడు ఉన్నదాంట్లో ఎంతోమందికి సేవ చేయగలుగుతున్నాను. అది నా తల్లిదండ్రుల పుణ్యఫలం. వివాహం తరువాత నన్ను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్న నా భార్య పూజాఫలం. నాకు పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నా' అని చెమర్చిన కళ్లతో చెప్పారు.

### స్ఫూర్తిదాయకం ఈ ప్రయాణం



కడుబీదరికం నుంచి దేశంలోనే ప్రతిష్టాత్మక బ్యాంకుల్లో ఒకటైన యూనియన్ బ్యాంక్ విశాఖ డిప్యూటీ జోనల్ హెడ్‌గా ప్రస్తుతం బాధ్యతలు నిర్వహిస్తున్నారు దేవర శంకర్రావు. నేను నా 18 ఏట బ్యాంకు ఉద్యోగంలో చేరాను. ఇందులో 35 సంవత్సరాలుగా సుదీర్ఘ ప్రయాణం చేస్తున్నాను. తొలుత 12 శాఖలకు బ్రాంచి మేనేజర్‌గా పనిచేసాను. అలా ప్రారంభమైన నా బ్యాంకు ప్రస్థానం, నేడు 600 శాఖలకు పాలనాధికారిగా, 4,000 మంది ఉద్యోగుల సిబ్బంది పర్యవేక్షణా బాధ్యతలను నిర్వర్తించటం,. ఇదంతా కేవలం చదువు వల్లే సాధ్యమైందని నమ్ముతున్నాను. యువత కూడా సమున్నత లక్ష్యాలు సాధించడానికి , ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి పేదరికం అడ్డు కాదని, గుర్తించాలని, అందుకు అవసరమైన కృషి, పట్టుదల ముఖ్యమని తెలుసుకోవాలని అంటారు శంకర్రావు. అందుకే ఉద్యోగం చేస్తూ కూడా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుంచి ఎంఏ సోషియాలజీతో సహా మరిన్ని కోర్సులు పూర్తి చేశాను. "ఎవరైనా నీ దగ్గరేముంది అని హేళన చేస్తే.. గెలిచే వరకు ప్రయత్నించే ఓపిక ఉంది అని కుండ బద్దలు కొట్టినట్లు యువత పట్టుదలతో చెప్పాలని" తన సిబ్బందిలో స్ఫూర్తి నింపుతుంటారు శంకర్రావు.



# నాగేశ్వరి టింబర్ డిపోలో అగ్ని ప్రమాదం

**అర్ధరాత్రి మంటలు, రూ.కోటికి పైగానే ఆస్తినష్టం**

**చిలకలూరిపేట, బాపట్ల నుంచి అగ్నిమాపక సిబ్బంది**

**నాలుగు గంటల పాటు శ్రమించి అదుపులోకి మంటలు**

**విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణమని అనుమానం**

పర్చూరు, మేజర్‌న్యూస్: చీరాల రోడ్డులో ఉన్న నాగేశ్వరి టింబర్ డిపోలో అర్ధరాత్రి ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. మంటలు పెద్దఎత్తున చెలరేగడంతో స్థానికులు అప్రమత్తమయ్యారు. ఇళ్ళల్లో ఉన్న నీటితో మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించారు. డిపోలో ఉన్న దుంగలకు కూడా మంటలు వ్యాపించడంతో అగ్నికీలలు ఎగిసిపడ్డాయి. సమాచారం అందుకున్న ఎస్సై మాల్యాద్రి, సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. చీరాల, చిలకలూరిపేట, బాపట్ల నుంచి అగ్నిమాపక దళాలను తెప్పించి రంగంలోకి దించారు. ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేందుకు నాలుగు గంటల పాటు శ్రమించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లే అగ్నిప్రమాదం సంభవించి ఉంటుందని భావిస్తున్నారు. ఈ ప్రమాదంలో ఒక కారుతో పాటు కలప దుంగలు కూడా పూర్తిగా దగ్ధం కావడంతో కోటికి పైగానే ఆస్తినష్టం జరిగి ఉంటుందని అంచనా వేశారు. విషయం తెలుసుకున్న రీజనల్ ఫైర్ అధికారి జిలాని, జిల్లా ఫైర్ అధికారి మాధవ నాయుడు సంఘటన స్థలానికి చేరుకొని అగ్నిప్రమాదానికి గల కారణాలను పరిశీలించారు. డిపో యజమాని శేషబ్రహ్మాచారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో టింబర్ డిపోలో మంటలు వ్యాపించాయని తనకు ఫోన్ వచ్చిందని శేషబ్రహ్మాచారి తెలిపారు. వెంటనే డిపోకి వెళ్ళి చూడగా డిపో అంతా మంటలు వ్యాపించి ఉన్నాయని, కేకలు వేసి చుట్టుపక్కల వారందరిని అప్రమత్తం చేసినట్లు చెప్పారు. ఎంత ప్రయత్నించినా మంటలు అదుపులోకి రాకపోవడంతో పోలీసులు, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించినట్లు ఆయన తెలిపారు. అగ్నిప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు క్లూస్ టీంను కూడా రంగంలోకి దించారు. ఆస్తినష్టం, ప్రమాదానికి గల కారణాల గురించి ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

# అభివృద్ధి రథసారథి సీఎం చంద్రబాబు

**ఆర్థిక వ్యవస్థ గురించి ఆర్థిక ఉగ్రవాది జగన్‌రెడ్డి మాట్లాడటం విడ్డురం**

**దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఆర్థిక రంగాన్ని చిన్నాభిన్నం చేసి అన్ని రంగాలను అథఃపాతాళంలోకి నెట్టేసిన జగన్‌రెడ్డి నేడు కూటమి ప్రభుత్వం విషం చిమ్మడం విడ్డూరంగా ఉందని దర్శి నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. చెప్పిన అబద్ధాన్నే మరలా మరలా చెప్పడం, అబద్ధాలను నిజాలుగా చిత్రీకరించడంలో జగన్‌రెడ్డి ఆరితేరాడని ఆమె ధ్వజమెత్తారు. జగన్‌రెడ్డి విధ్వంసం చేసిన ప్రజా రాజధాని అమరావతి, ఉమ్మడి గోదావరి జిల్లాల జీవనాడి పోలవరాన్ని నేడు చంద్రబాబు వేగవంతం చేశారన్నారు. ఐదేళ్లలో యువతకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని, నేడు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా చంద్రబాబు అడుగులు వేస్తున్నారన్నారు. అది 90 శాతం పూర్తి అవుతున్నట్లు దావోస్ పర్యటనతో తేలిపోయిందని చెప్పారు. జగన్ రెడ్డి నాసనం చేసిన అనేక సంక్షేమ పథకాలను తిరిగి గాడిలో పెట్టింది చంద్రబాబు అన్నారు. రాష్ట్రాన్ని గంజాయికి అడ్డాగా జగన్ రెడ్డి మార్చితే నేడు గంజాయి, డ్రగ్స్‌పై కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందన్నారు. గాడితప్పిన విద్యా రంగాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కష్టపడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిని ఏడే నెలల్లోనే రాష్ట్రానికి రూ.6 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని గుర్తుచేశారు.



### ఎంపి యోగక్షేమాలు తెలుసుకున్న లక్ష్మి

ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి అపోలో హాస్పిటల్‌లో బైపాస్ సర్జరీ చేయించుకున్నారన్న సమాచారంతో దర్శి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గురువారం ఫోన్‌కాల్ ద్వారా వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ విజయవంతంగా పూర్తయిందని, ఎంపీ మాగుంట ఆరోగ్యంగా ఉండడంతో ఫోన్‌లో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, యువనేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లు మాట్లాడారు.

### నాగేశ్వరరావు కుటుంబానికి పరామర్శలు



చందలూరు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు బావ, రిటైర్ వి.ఆర్.ఒ శింగంశెట్టి నాగేశ్వరరావు గత రాత్రి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ గురువారం చందలూరు చేరుకొని నాగేశ్వరరావు పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారితో పాటు మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి నగరపంచాయితీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, నాయకులు పాల్గొన్నారు.

# దోమల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: టంగుటూరు గ్రామంలో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ముందస్తు చర్యలలో భాగంగా దోమల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు పేర్కొన్నారు. అంబేద్కర్‌నగర్ కాలనీలో గురువారం రాత్రి సైడ్ కాలవలలో దోమల నిర్మూలనకు ఫాగింగ్ బెల్లం జయంత్ బాబు, గ్రామ సర్పంచ్ మద్దిరాల మమత చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక జనాభా కలిగిన టంగుటూరు గ్రామంలో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా గ్రామంలో పారిశుధ్యంపై అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సర్పంచ్ మద్దిరాల మమత మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ పంచాయతీ సిబ్బందికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి హరిబాబు, పంచాయతీ పాలకవర్గం సభ్యులు మక్కిన కోటేశ్వరరావు, కామని వెంకట్రావు, నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు, జక్కుల శ్రీను, కారుమంచి అనిల్, దాము తోటి వంశీ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఓపెన్ డే కార్యక్రమం




కందుకూరురూరల్, మేజర్‌న్యూస్: టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్మీడియట్ కళాశాలల సిబ్బందికి, విద్యార్థినీ విద్యార్థులకు 'ఓపెన్ డే'లికార్యక్రమం నిర్వహిం చారు. టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు గల సౌకర్యాలు, విద్యార్థుల యొక్క నైపుణ్యాల మెరుగుదల కోసం చేపడుతున్న కార్యక్రమాల్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవికుమార్ వివరించారు. తమ కళాశాలలో అత్యున్నత విద్యార్హతలు గల అధ్యాపకులు, మెరుగైన అవస్థాపన సౌకర్యాలు, లాబరేటరీ సౌకర్యాలు, విశాలమైన క్రీడాస్థలం ఉన్నాయని, విద్యార్థులను ఉద్యోగాలకి సిద్ధం చేసి తమ కళాశాల నుంచి పంపడం తమ లక్ష్యమని ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా వివరిం చారు. కావున చుట్టుపక్కల జూనియర్ కళాశాల విద్యార్థుల్ని తమ కళాశాలలో చేరే విధంగా సహకరించాలని వారిని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో కందు కూరు, పొన్నలూరు, సింగరాయ కొండ, టంగు టూరు, చుండి, వలేటివారిపాలెం జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు. టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సి పాల్ డాక్టర్ ఏడుకొండల నరేంద్ర, అధ్యాపకులు డాక్టర్ కే సుజాత, డాక్టర్ కె వి పద్మావతి, డాక్టర్ పి రాజగోపాల్, డాక్టర్ ఎన్వి శ్రీహరి, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు

# సరళాదేవినగర్ వాసులకు ఇళ్ల పట్టాలి ఇవ్వాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ డిమాండ్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగర పరిధిలోని పేర్నమిట్టలో 48వ డివిజన్ పరిధిలోని సరళా దేవి నగర్ వాసులకు వెంటనే నివేశిత స్థలాల పట్టాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ డిమాండ్ చేశారు. సరళా దేవి నగర్ సిపిఐ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ సరళా దేవినగర్ వాసులు గత 20సంవత్సరాలకు పైగా వివాద రహిత భూమిలో గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారు. కాలనీకి అధికారులు విద్యుత్ సౌకర్యం, తాగునీరు అందిస్తున్నారు. ప్రభుత్వం ఈపాటికి భూములేని పేదలకు నివేశిత స్థలాలు ఇస్తామని ప్రకటన చేసిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సరేనా దేవి నగర్ వాసులకు వారు నివాసం ఉంటున్న స్థలాలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు, ఏపీ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ముత్తని అంజయ్య, అనంతలక్ష్మి, కైలా అజయ్, ఇస్తర్ల నరసింహ, రమేష్, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బిసీలకు అండగా బిసివై పార్టీ : అడ్వకేట్ శ్రీనివాస్ యాదవ్

**పొదిలి పోలీస్‌స్టేషన్‌లో అక్రమ కేసులుపై అండగా నిలిచిన రామ చంద్ర యాదవ్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : బిసి మహిళలపై అక్రమ కేసులు, హై కోర్ట్ ద్వారా అండగా నిలిచిన బిసివై రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర యాదవ్‌కు పార్టీ నాయకులు, అడ్వొకేట్ నర్రావుల శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇటీవల పొదిలి మడలం, సళ్ళురు గ్రామంలో యాదవ సామజిక వర్గానికి చెందిన యలగాల వెంకటేశ్వర్లు మృతుదేహాని స్మశానం వద్ద అంత్యక్రియలు నిర్వహించుకొనివ్వకుండా అడ్డుకున్న దానిపై రామచంద్ర యాదవ్ గ్రామ మహిళలు, ప్రజలు సంఘటనకు బాద్యులైన పొదిలి ఎస్.ఐ, సిఐ, తహసీల్దార్‌పై కంప్లైంట్ ఇవ్వడానికి పొదిలి పోలీస్ స్టేషన్‌కి వెళ్తే, స్టేషన్‌లోకి బాధిత కుటుంబానికి చెందిన వ్యక్తులను రాన్నివ్వని పరిస్థితిలో రామచంద్ర యాదవ్, మహిళలు, గ్రామ ప్రజలు రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. పోలీసులపై దాడి చేశారని కేసుల కట్టారు.

ఈ క్రమంలో మహిళలకు, యువతకు అండగా నిలిచి హై కోర్టులో అక్రమ కేసులను కోటివేయాలని వేసిన పిటిషన్‌పై హై కోర్ట్ ఎవరిని అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది. నోటీసులు ఇచ్చి విచారణ జరిపి ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని సూచించారు. దీంతో బిరామచంద్ర యాదవ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

రామచంద్ర యాదవ్ ఎక్కడ బిసిలకు అన్యాయం జరిగిన ముందుంటారని, బీసీని మహిళలకు, యువతకు గ్రామ ప్రజలకు రామచంద్ర యాదవ్ ఎల్లపుడు అండగా ఉంటారని మరో సారి రుజువైయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో బలరాం, తోక వీరయ్య, ప్రతాప్, అంగిరేకుల కోటయ్య, పాల్గొన్నారు.

# వేటకు వెళ్లి సముద్రంలో గల్లంతైన వాడరేవు మత్స్యకారుడు

బాపట్ల జిల్లా చీరాల, మేజర్‌న్యూస్: చీరాలలోని వాడరేవు సముద్రంలో వేటకు వెళ్లిన ఓసిపిల్లి రమణ(57) అనే మత్స్యకారుడు గల్లంతయ్యాడు. చీరాల వాడరేవుకు చెందిన అయన ముగ్గురు మత్స్యకారులతో ఆదివారం వేటకు వెళ్లాడు. సోమవారం రాత్రి నిద్రిసుండగా పడవలో నుంచి జారీ సముద్రంలోకి పడిపోయాడు. ఎంత వెతికినా ఆచూకీ కన్పించకపోవడంతో చివరికి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. గురువారం వరకు ఆచూకీ లేకపోవడంతో అతని కుటుంబ సభ్యులు విలపిస్తున్నారు.



# ఇంటి పన్నులు వసూలు చేయాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఇంటి పన్నుల వసూలు ముమ్మరం చేయాలని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అన్నారు.కర్లపాలెం మండలం యాజలి సచివాలయం, అంగ న్వాడీ సెంటర్,కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పాతనందయపాలెం సచివాలయం, కమ్యూ నిటీ హెల్త్ సెంటర్ ను ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ సమయపాలన పాటిస్తూ, సర్వేలన్ని సకాలంలో పూర్తి చేయాలన్నారు. సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండా లన్నారు.

ఈ కార్యక్రమంలో సచివాలయ కార్య దర్శులు వీరాస్వామిరెడ్డి, పావని, ఆరోగ్య సిబ్బంది ,సచివాలయ సిబ్బంది, అంగ న్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా వివిధ విభాగాలకు అధ్యక్షుల నియామకం

కందుకూరురూరల్, మేజర్‌న్యూస్: వైకాపా కందుకూరు నియోజక వర్గంకు చెందిన పలువురిని ఆ పార్టీ వివిధ విభాగాలకు నియమించింది. నియోజకవర్గం వైయస్సార్సీపి యూత్ వింగ్ అధ్యక్షులుగా మద్దసాని నవీన్ కృష్ణ, నియోజకవర్గం వైయస్సార్సీపి డాక్టర్ వింగ్ అధ్యక్షులుగా చింతల పూడి సుధాకర్, నియోజకవర్గం వైయస్సార్సీపి పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులుగా గొర్ల రమేష్, వైఎస్సార్‌టియుసి అధ్యక్షులుగా మట్టే వేణుగోపాల్ ,నియోజకవర్గం వైయస్సార్సీపి అంగన్వాడి వింగ్ అధ్యక్షులుగా దేవరకొండ ఆదిలక్ష్మి, నియోజకవర్గం వైయస్సార్సీపి వీవర్స్ వింగ్ అధ్యక్షులుగా ముట్టే ఏడుకొండలు, నియోజకవర్గం వైయస్సార్సీపి వాణిజ్య విభాగం అధ్యక్షులు గా కందగడ్డల వెంకటేశ్వర్లు,నియోజకవర్గం వైయస్సార్సీపి లీగల్ వింగ్ అధ్యక్షులుగా సింగరాజు పవన్ కుమార్, నియోజకవర్గం వైయస్సార్సీపి మున్సిపల్ వింగ్ అధ్యక్షులుగా పిడికిటి శంకర్, వైయస్సార్సీపి క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులుగా ఉచ్చులూరి రవీంద్ర, నియోజకవర్గం వైయస్సార్సీపి సోషల్ మీడియా వింగ్ అధ్యక్షులుగా కాపులూరి మధుసూదన్, వైయస్సార్సీపి ఇంటలెక్చువల్ వింగ్ అధ్యక్షులుగా బొందల ప్రభాకర్‌రావు, వైయస్సార్సీపి బీసీ సెల్ అధ్యక్షులుగా వల్లెపు ఏడుకొండలు, వైయస్సార్సీపి స్టూడెంట్ వింగ్ అధ్యక్షులుగా కర్పూరపు అశోక్, వైయస్సార్సీపి వింగ్ అధ్యక్షులు పాలవల్లి అమర్నాథ్‌రెడ్డి, కందుకూరు నియోజక వర్గం వైయస్సార్సీపి మైనార్టీ సెల్ అధ్యక్షులుగా సయ్యద్ ఫజల్, వైయస్సార్సీపి ఎస్టి సెల్ అధ్యక్షులుగా చేవూరి శ్రీనివాసమూర్తి, నియోజకవర్గం వైయస్సార్సీపి వికలాంగుల విభాగం అధ్యక్షులుగా బద్దిపూడి ప్రభాకర్ రావు, నియోజకవర్గం వైయస్సార్సీపి గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులుగా యారమాల నాగభూషణం, నియోజకవర్గం వైయస్సార్సీపి ఎస్సీ సెల్ అధ్యక్షులుగా దగ్గుమాటి కోటయ్య. నియోజకవర్గం వైయస్సార్సీపి రైతు విభాగం అధ్యక్షులుగా నలమోతు చంద్రమౌళి,నియోజకవర్గం వైయస్సార్సీపి మహిళా విభాగం అధ్యక్షులుగా తుళ్లూరి ఆదిలక్ష్మిని నియమించారు. వివిధ విభాగాలకునియమితులైన వారు మాజీశాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్‌యాదవ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబును కలసిన గొట్టగట్టు సర్పంచ్ సుఖదేవ్

పొదిలి, మేజర్ న్యూస్: పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ బాబు ను గురువారం గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్ మర్యాద పూర్వకంగా జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ఆయన కార్యా లయంలో కలిసారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



# విద్యార్థులకు నులి పురుగులు నివారణ మందులు



ముండ్లమూరు మేజర్‌న్యూస్: మండలం లోని అన్ని పాఠశాల లు, అంగన్వాడీ లో చుదువుకునే విద్యార్థుల కు నులి పురుగులు నివారణకు మందులు పంపిణి చేయటం జరుగుతుందని మారెళ్ల పి. హెచ్. సి. డాక్టర్ మధు శంకర్ తెలిపారు.ఆశా వర్కర్స్ డే సందర్భంగా మారెళ్లలో పి. హెచ్. సి లో ఆశ వర్కర్స్, ఎ. ఎన్. ఎం లు తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుశంకర్ మాట్లాడుతూ రక్తహీనత నివారణ, నులిపురుగులు నివారణకు ఆల్బెండాజోలు మాత్రలు అన్నిపాఠశాలలు, అంగనవాడీలు లో చదివే 4000 మందివిద్యార్థుల కు సిబ్బందితో త్వరలో వేయటం జరుగుతుందని వైద్యాధికారి తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆశ వర్క్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో పొలం పిలుస్తోంది

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: భట్టిప్రోలు మండలంలో ని ఓలేరు,పెదలంక గ్రామాల లో మండల వ్యవసాయ అధికారి వారి ఆధ్వర్యం లో మొక్కజొన్న పంటలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.మొక్కజొన్న లో సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ అధికారి కే.లక్ష్మి ప్రసన్న రైతులకు సూచించారు. అలానే రైతులు అందరూ రెండవ పంట ను,ఈ పంట నమోదు, ఈ కే ఎట్క్ సీ చేయించు కొనుటకు ఫిబ్రవరి 10 ఆఖరు తేదీ అని, కావున రైతులుఅందరూ తప్పనిసరిగా రైతు భరోసా కేంద్రాల వద్దకు వెళ్లి నమోదు చేయించుకోవాలని తెలియజేసారు.ప్రతి రైతు అగ్రిస్టాక్ ఫార్మర్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి తమ వివరాలు రైతు భరోసా కేంద్రాల్లో ఇచ్చి నమోదు చేయించుకోవాలని తెలియచేసారు.